


చిన్నారి చిట్టిపాపడి ఆటకోసం కమలాకరం కొన్నాడొక కుక్కపిల్లని!... నొక్కాడు పొట్టమీద 'కంయ్యి' మంది కుక్కపిల్ల! ఫక్కున నవ్వేడు పాపడు! ప్రాణంలేని బొమ్మ కాబట్టి సరిపోయింది. నొక్కితే 'కంయ్యి' మంటుంది; లేకపోతే చైతన్యరహితంగా పడుంటుంది.

ఆ అజ్ఞానుడు అంతులేని ఆనందంతో కుక్కపిల్లని చాలాసేపు ఆడించేడు. పొట్ట పగిలేలా అరిచి అరిచి విశ్రాంతి తీసుకుంది కుక్కపిల్ల.

అలసినకుక్క మరి పనికొచ్చింది కాదు పాపడికి. కేవలం ఆడినమేకాక నడవడం కూడా వచ్చిన జీవంగల కుక్కపిల్లయితే పాపడితోపాటు తనూ ముచ్చటతీరా ఆడుకోవచ్చు. చాలాకాలంనుంచీ ఆ కోయి పెడుతూ వస్తూన్న తన సరదాను పాపడి పేరుతో తీర్చుకోవాలనుకున్నాడు కమలాకరం.

మూడు సంవత్సరాల వయస్సునిండిన తన ముద్దుపాపడి ముచ్చట తీర్చటందుకు ముప్ఫయి దినాలయినా నిండని ముచ్చటగొలిపే చక్కని కుక్కపిల్లను తల్లినుండి వేరుచేసి తీసుకొచ్చేడతను.

అది మేలుజాతి కుక్కపిల్ల కాదు. అలా అని నీచజాతికి చెందినదీ కాదు. ఏదో సంకరజాతికి చెందినది. అంతకంటె మేలుజాతిది సాధారణంగా డబ్బిచ్చి కొంటేగాని లభ్యమవదు కాబట్టి, అది సంకరజాతి దయినప్పటికీ అది ఎంతో బాగా నచ్చిందతనికి. కుక్కకు పేరుపెట్టడం ఆచారం. 'లిల్లీ' అని పేరుపెట్టేడు.

...లిల్లీ మనిషిచే తయారుచేయబడ్డ రబ్బరుకుక్కవంటిది కాదన్న సంగతి పాపడికి తెలీదు. వెనక రెండుకాళ్లూ పట్టుకొని మీదికెత్తేడు. "కంయ్యి...కం...య్యి...," మని బాధతో అరుస్తూ గిజగిజలాడుతూవుంటే క్రిందకొదిలేసేడు. బాగా ఏడిచింది... తరువాత ఒళ్లు దులుపుకొని లేచి పాపడి కేసి చూస్తూ తోకాడించడం మొదలుపెట్టింది. తోకపట్టుకొని లాగేడు. జాలిగా మూలిగింది. తల్లి కడుపులో ఉన్నప్పుడే విశ్వాసము చూపడాని కర్థమేమిటో తెలుసుకుంది. పాపడు తన చిన్నయజమాని, ఏమీ అనకూడదు. ఎన్ని బాధలయినా అవమానా లయినా భరించ వలసిందే. అంత చిన్నవయసులో అంతజ్ఞానం లిల్లీ కెలా వచ్చిందో.

రబ్బరు కుక్కపిల్ల ఖరీదు అరణాలు. ఆతరువాత దానిగురించి మరి మదుపు పెట్ట వలసిన అవసరం లేకపోయింది. జీవంగల యీ కుక్కపిల్ల ఖరీదు ఫలానా ఇంత అని చెప్ప డాని కవకాశం లేదు. కమలాకరం ఉల్లా

## ఆకుండి నారాయణమూర్తి

గానే సంపాదించేడు. కానీ అదనంగా రోజూ సేరుపాలు దాని గురించి కొనవలసొచ్చింది. అతని జీతం నెలకు అరవై రూపాయలు. వాళ్ళ తిండికే సరిగ్గా చాలదు. ఇక ఈ కుక్కపిల్లకు రోజూ పాలు కొనడం కష్టమే అనిపించింది. ఓ వారంరోజులు గడచేక ఓ అణా పాలు చాలనుకున్నాడు. మరో వారంరోజులు గడచేయి. ఇల్లాలి సలహా ననుసరించి పాలు కొనడం మానేసి, అన్నం పెట్టడం మొదలెట్టేడు. ఘనపదార్థాలను బాగా జీర్ణించుకోగలిగేటంతటి శక్తి ఇంకా లేదా కుక్కపిల్లకి.

అదృష్టవశాత్తూ లిల్లీ పొరుగునవున్న సీతాపతిగారి కొడుక్కి నచ్చింది. ఆ అబ్బాయి పేరు వేణు. వయస్సు సుమారు ఎనిమిది సంవత్సరాలు. వాళ్ళు పాడిగల వాళ్ళవడంచేత పాలకు లోటులేదు! — అప్పుడప్పుడు వేణుద్వారా లిల్లీకి పాలూ బిస్కటూ లభ్యమవుతూ ఉండేవి!

రెండు మాసాల తరువాత...

పాపడు ఎత్తుకొని ఆడుకోడానికి వీలు లేనంత పెద్దదయింది లిల్లీ! లిల్లీమీద పాపడికి మోజు తగ్గింది.

పాపడు తినగా పారేసిన మెతుకులు కమలాకరం ఇంట్లో లిల్లీకి లభ్యమయేవి. కానీ సీతాపతిగారింట్లో పప్పూ అన్నం, బిస్కట్లూ, రొట్టెలూ అప్పుడప్పుడు లభిస్తూ ఉండేవి! వేణుకే దానిమీదంత అభిమానం లేకపోయినట్లయితే ఈ రకం భోగానికి దానికవకాశం లేకపోయుండేది.

* * *

ఆవాళ లిల్లీమీద బాగా కోపంవచ్చింది కమలాకరానికి. రాత్రి ఇంటికి రావడం మానేసి సీతాపతిగారింట్లో పడుకోవడమే లిల్లీ చేసిన ఘోరమయిన అపరాధం. అంచేతే అంతకోపం వచ్చింది. తను పెంచుతున్నాడు దాన్ని. అంచేత తనయింటికి కాపలా కాయవలసినబాధ్యత దానికుంది. అలాంటిది సీతాపతిగారింటికి కాపలా కాయడం చాలా అసందర్భం. ఉదయం ఇంటికి రాగానే చితక్కొట్టేడు లిల్లీని. యజమాని ఎందుకు కొట్టేడో అర్థంకాలేదు లిల్లీకి. అటువంటి తప్పు పనిని మరి నాలుగైదు దఫాలు చేసింది.

అసలు విషయాన్ని గ్రహించేడు కమలాకరం. లిల్లీదికాదా తప్పు... తాము పెంచుతున్న కుక్కకు వాళ్లు తిండిపెడుతూండడం చాలా అసందర్భమయిన విషయం. ఆ తిండి కాశించి, లిల్లీ అక్కడకు పోతున్నా, అది నోరులేనిజంతువు; ఈ విషయంలో దాని తప్పేముందిగనక?

ఏదో మాటలసందర్భంలో సీతాపతిరావు గారితో అన్నాడు కమలాకరం — "ఈమధ్య లిల్లీ మాయింటిదగర సరిగ్గా ఉండడం లేదండీ

(62 వ పేజిచూడండి)

# లిల్లీ

(38-వ పేజీ తరువాయి)

కాబట్టి ఎవరింటిదగ్గరో ఉండిపోతున్నావు. కుక్క బాగుందికదా అని, ఇంతమంది వచ్చేసి ఎవరో ముచ్చిక చేసుకుంటున్నట్లుంది! ఇలా మా కుక్కని ముచ్చిక చేసుకొని దాన్ని వాళ్ళ స్వంతం చేసుకొనేటందుకు ప్రయత్నించడం చాలా అన్యాయం. మీరేమంటారు?"

విషయం అర్థమయింది సీతాపతిగారికి.




వాని తల్లి 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలు చూచి బట్టను కొని ఉంటే బాగుండేది!

చాలనట్లుగా క్రుంగిపోయే దుస్తులను ధరించి మంచి అవకాశములను జారవిడుచుకోకండి! మీరు మామూలు బట్టలు లేక కుట్టి తయారుగా ఉన్న దుస్తులను కొనునప్పుడు వాటిమీద 'సాన్ఫొరైజ్‌డ్' ('Sanforized') లేబిలును చూడాలని జ్ఞాపకముంచుకోండి. 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలుగల బట్టలతో కుట్టిన దుస్తులు చాల సార్లు ఉతికినా కూడ చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవని మీరు నమ్మవచ్చును!

లేబిలు మీద 'సాన్ఫొరైజ్‌డ్' గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు!

కెట్టిన నియమించిన 'సాన్ఫొరైజ్‌డ్' అనే ట్రేడు మార్కునకు అధికారయుతమైన స్వామ్యులు, క్లూయెట్, పీబాడి అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడిన, ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణమునకు తగినట్లుగా క్రుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడ్ మార్కు వేయుటకు అంగీకారము ఇస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 96 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2


"ఇకముందు మీ కుక్కని మంచిభాయింటాలో ఉంచండి. కట్టువిప్పకండి సాధారణంగా. మీ గుమ్మాన్ని దాటనివ్వకండి!" అని సలహా ఇచ్చారు సీతాపతిగారు. కానీ లోపల్లోపల చాలా కష్టమనిపించిందతనికి.

— ఆ మర్నాడు సీతాపతిగారు పది రూపాయలయితే అయిందని, ఓ కుక్కని కొత్తకుక్కపిల్లని కొనేసేరు. వేణుదానికి జాకీ అని పేరుపెట్టేడు.

లిల్లీకంటే జాకీ, ఎంతో మంచిది, అంత ముద్దుగుంటది అని వేణుభావం!

— లిల్లీని మంచి అదుపాజ్ఞలలో ఉంచేడు కమలాకరం, ఎప్పుడోగాని అసలు కట్టువిప్పేవాడే కాదు!

* * *

లిల్లీ ఇప్పుడు గజ్జికుక్క. చాలా అసహ్యకరంగా తయారయింది!

చాలా విచారించేడు కమలాకరం. స్వేచ్ఛగా తిరగవలసినదాన్ని మెడలో గొలుసు బిగించి నిస్సారమయిన ఎంగిలి మెతుకులు పెడితే ఏమవుతుందిమరి?

పాపడు లిల్లీని ముట్టుకుంటాడేమోనని అల్లారిభయం! ఆ గజ్జి కొస్తా పాపడికి అంటుకుంటే!

...ఇంట్లోంచి కుక్కని తగిలేయమని హుకుం జారీ చేసిందా ఇల్లాలు...

కట్టు విప్పేసేడు కమలాకరం.

తగిలేయడానికి మనసొప్పలేదు. దానం తటది పోతేబాగుండు అనుకున్నాడు.

విశ్వాసం గల జంతువుగా మరి.

ఎటూ పోలేక అక్కడే కాపతో పడుక్కుంది.

యజమాని ఇంటిదగ్గర లేనప్పుడు ఆ ఇల్లాలు లిల్లీని వీధులోకి నెట్టి తలుపేసింది.

వీధిగుమ్మంలో ఆ ఎండలో పడుక్కుంది లిల్లీ.

దారంట పోతూ పోతూ వేణు లిల్లీని చూసేడు.

"రా" అని పిలిచేడు. తలగత్తుకొని వెళ్ళి తోకాడించింది.

వాడితో పాటు వాళ్ళింటికి వెళ్ళింది.

—సీతాపతిగారు దాన్ని చూసేరు. కమలాకరం దగ్గరకు లిల్లీని వెంటతీసుకెళ్ళి - "మీ లిల్లీ మా యింటికొచ్చేసింది. కట్టేయండి!" అన్నారు.

"ఏవసేవం! ఇంత మాత్రానికి మీరు స్వయంగా దీన్ని తిసుకొచ్చి నాకప్పచెప్పాలా! ఇంతకీ ఇది మా యింట్లో ఉంటే ఒకటే, మీయింట్లో ఉంటే ఒకటేగా! ఎక్కడుంటే ఏంటి చెప్పండి?" అన్నాడు కమలాకరం.

సీతాపతిగారి చిరునవ్వులోని అంతరార్థం కమలాకరానికర్థమయింది. ★